క్లుప్తంగా

యువకులకు క్రికెట్ కిట్లు పంపిణీ


కిట్లు పంపిణీ చేస్తున్న సర్పంచ్

గంభీరావుపేట: మండలంలోని లింగన్నపేటలో పలువురు యువకులకు ఆదివారం క్రికెట్, వాలీబాల్ కిట్లు పంపిణీ చేశారు. లబ్ధిదారులకు కల్యాణలక్ష్మీ చెక్కులు అందజేశారు. సర్పంచ్ చైతన్య, ఉపసర్పంచ్ దుబాసి రాజు తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగులకు ఉచిత ప్రయాణం అమలు చేయాలి


మాట్లాడుతున్న బియ్యంకార్ శ్రీనివాస్


సిరిసిల్లటౌన్: ఆర్టీసీ బస్సుల్లో ఇప్పటికే దివ్యాంగులకు ఉచిత ప్రయాణం జీవో ఉందని వెంటనే ఆ జీవోను అమలు చేయాలని సిరిసిల్ల పౌరసంక్షేమ సమితి అధ్యక్షుడు బియ్యంకార్ శ్రీనివాస్ కోరారు. జిల్లా కేంద్రంలో ఆదివారం నిర్వహించిన దివ్యాంగుల సమావేశంలో మాట్లాడారు. బస్సుపాస్‌లను ఐదేళ్లకోసారి రెన్యూవల్ చేయాలని కోరారు. దివ్యాంగుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు మంగళారపు రాజేందర్, హరిప్రసాద్, వెల్టి గణేశ్, ఖాదర్, రమేశ్, లత, అమర్‌నాథ్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

'జెడ్పీటీసీపై విమర్శలు చేసే నైతికత లేదు'


మాట్లాడుతున్న ధర్మారెడ్డి హారికారెడ్డి

తంగళ్లపల్లి: తంగళ్లపల్లి జెడ్పీటీసీ పూర్మాని మంజులరెడ్డిపై విమర్శలు చేసే నైతికత బీఆర్‌ఎస్ నాయకులకు లేదని కాంగ్రెస్ పార్టీ మండల మహిళా అధ్యక్షురాలు ధర్మారెడ్డి హారికారెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. మండల కేంద్రంలోని ప్రెస్‌క్లబ్‌లో ఆదివారం విలేకరులతో మాట్లాడారు. జెడ్పీటీసీపై అవాక్కులు చెవాక్కులు పేలుతున్న ఎంపీపీ మానస, బీఆర్‌ఎస్ నాయకులు.. జెడ్పీటీసీ మంజుల గతంలో అనారోగ్యానికి గురైనప్పుడు ఏ ఒక్కరోజైనా పరామర్శించారా? అని ప్రశ్నించారు. ఏ ఒక్క రోజైనా సర్వసభ్య సమావేశానికి జెడ్పీటీసీని స్వయంగా ఆహ్వానించారా ? అని ప్రశ్నించారు. ఎంపీటీసీ కోడి అంతయ్య తన గుర్తింపు కోసం జెడ్పీటీసీ మంజులను రాజీనామా చేయాలని మాట్లడాటాన్ని తప్పుబట్టారు. పార్టీ మారడం వ్యక్తిగత విషయమన్నారు. మరోమారు కాంగ్రెస్ నాయకులను విమర్శిస్తే చూస్తూ ఊరుకునేది లేదని హెచ్చరించారు. కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షురాలు సంగీత, శోభారాణి, కార్యదర్శి తక్కల సునీతరాణి, సహాయ కార్యదర్శి భాగ్యలక్ష్మి, కాంగ్రెస్ మహిళా నాయకురాలు అరుణ తదితరులు పాల్గొన్నారు.

కూలిపోతున్న డ్రెయినేజీ


కూలిపోయిన డ్రెయినేజీ

గంభీరావుపేట: మండలంలోని రాజేశ్వర్‌రావు నగర్‌లో నూతనంగా రూ.30లక్షలతో నిర్మించిన డ్రెయినేజీ నాణ్యతాలోపంతో కూలిపోతుందని గ్రామస్తులు ఆరోపించారు. నిర్మాణ సమయంలో నాణ్యతా ప్రమాణాలు పాటించకపోవడంతోనే కూలుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు పిట్ల, తదితరులు ఉన్నారు.

అలరించిన గణిత ప్రదర్శన


గణిత ప్రదర్శనలో చిన్నారులు

సిరిసిల్లటౌన్: గణిత దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆదివారం సిరిసిల్ల గాంధీనగర్‌లోని 'చైతన్యభారత్' స్కూల్ ఆధ్వర్యంలో గణిత మేళా నిర్వహించారు. గణితంపై విద్యార్థుల ప్రదర్శన అలరించింది. పాఠశాల యాజమాన్యం ఆడెపు రేవంత్, ఆడెపు కళ్యాణి పాల్గొన్నారు.

అయ్యప్పస్వామి ఆలయ నిర్మాణానికి విరాళం

తంగళ్లపల్లి: ఇల్లంతకుంటలో నిర్మిస్తున్న హరిహరపుత్ర అయ్యప్పస్వామి ఆలయానికి పలువురు దాతలు ఆదివారం విరాళాలు అందజేశారు. గాలిపెల్లికి చెందిన బద్దం మల్లారెడ్డి -స్వప్న దంపతులు రూ.18వేలు, ఇల్లంతకుంటకు చెందిన మురికి వీరేశం, కిరణ్, నటరాజ్ రూ.15,116 విరాళం అందజేశారు.

పిల్లల తిప్పలు.. పెద్దల పరిష్కారం


మర్రిపల్లిలోని కస్తూర్బా విద్యాలయం


ప్రారంభమైన నూతన బాత్‌రూమ్‌ల పనులు

- కస్తూర్బాలో విరాళాలతో మరుగుదొడ్ల నిర్మాణం
- ముందుండి పనులు చేయిస్తున్న పేరెంట్స్ కమిటీ సభ్యులు
- మర్రిపల్లి కేజీబీవీలో ఆదర్శం

వేములవాడరూరల్: ఎవరో వచ్చి ఏమో చేస్తారని ఎదురు చూడకుండా స్వచ్ఛందంగా ముందుకొచ్చారు. తమ పిల్లలు పడుతున్న ఇబ్బందులను పరిష్కరించేందుకు తల్లిదండ్రులే విరాళాలు సేకరించారు. అనుకున్నదే తడవుగా పనులు సైతం ప్రారంభించారు. వేములవాడరూరల్ మండలంలోని మర్రిపల్లి కస్తూర్బాగాంధీ విద్యాలయం విద్యార్థులు బాత్‌రూమ్‌లు సరిగ్గా లేక పడుతున్న కష్టాలను పరిష్కరించేందుకు తల్లిదండ్రులు కమిటీగా ఏర్పడ్డారు. చందాలు వసూలు చేసి మరుగుదొడ్ల పనులు మొదలుపెట్టారు. వీరి కృషికి మరింత మంది తోడవుతున్నారు.

307 మంది విద్యార్థినులు

వేములవాడరూరల్ మండలం మర్రిపల్లిలోని కస్తూర్బా గాంధీ విద్యాలయంలో 307 మంది విద్యార్థినులు విద్యనభ్యసిస్తున్నారు. ఈ విద్యాలయంలో కొన్ని నెలలుగా మరుగుదొడ్లు, స్నానాల గదులు సరిగ్గా లేక విద్యార్థినులు ఇబ్బందులు పడుతున్నారు. రోజుల తరబడి డ్రెయినేజీ బ్లాక్ కావడం, నీటి సరఫరాలో అంతరాయం కలుగుతుంది. ఈ విషయాన్ని పిల్లలు వారి తల్లిదండ్రులకు తెలపడంతో వారు వెంటనే స్పందించారు. దీనికిగాను గత శుక్రవారం ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసుకుని కొత్తగా బాత్‌రూమ్‌లు నిర్మించేందుకు వారే స్వచ్ఛందంగా విరాళాలు అందించారు. అలా సేకరించిన డబ్బుతో శనివారం బాత్‌రూమ్‌ల పనులు ప్రారంభించారు.

కమిటీగా ఏర్పడి

ఒక్కో తరగతి నుంచి ఇద్దరి చొప్పున 15 మందితో కమిటీని ఏర్పాటు చేసుకున్నారు. అందులో ఐదుగురు పనులను పర్యవేక్షించేందుకు ఎన్నుకున్నారు. ఈ పనులను శనివారం నుంచి ప్రారంభించి 15 రోజుల్లో పూర్తి చేయాలని నిర్ణయించుకున్నారు. ప్రభుత్వం నుంచి ఎలాంటి సహాయం కోరకుండానే తల్లిదండ్రులే ఈ పనులు చేస్తుండడంపై అధికారులు అభినందిస్తున్నారు. ఈ విషయం తెలుసుకున్న ఉన్నతాధికారులు వెంటనే ఆ పనులు పరిశీలించి సమస్య పరిష్కరించాలని ఇంజినీరింగ్ అధికారులకు ఆదేశించినట్లు తెలిసింది.

జిల్లాలోనే ఆదర్శం

మర్రిపల్లి కేజీబీవీ 2011లో ప్రారంభమైంది. 2014లో 10వ తరగతి వరకు అప్‌గ్రేడ్ కాగా.. 2018లో ఇంటర్ ప్రారంభించారు. నూతన భవన నిర్మాణానికి 2020లో దాదాపు రూ.2 కోట్లు మంజూరుకాగా.. 2021లో 42 గదులతో నిర్మించారు. ప్రస్తుతం 18 మంది ఉపాధ్యాయులు ఇక్కడ పనిచేస్తుండగా 307 మంది విద్యార్థులు చదువుకుంటున్నారు.

సంతోషంగా ఉంది



చాలా నెలలుగా మా కళాశాలలో బాత్‌రూమ్‌ల విషయంలో ఇబ్బందులు పడుతున్నాం. కొన్ని నెలలు ఇక్కడి నుంచి వేరే ప్రాంతానికి తరలిస్తారని తెలిసింది. వెంటనే మా తల్లిదండ్రులకు చెప్పాం. వారు స్పందించి ఈ నిర్ణయం తీసుకోవడం మాకు ఎంతో సంతోషంగా ఉంది.
– రజిత, సెకండియర్, మారుపాక

మా విన్నపంతోనే..



మా కళాశాలలోని సమస్యలను మా తల్లిదండ్రులకు చెప్పాం. ఎలాగైనా సమస్యలు పరిష్కరించాలని చెప్పడంతోనే వారు ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసుకున్నారు. కళాశాలకు సంబంధం లేకుండా బాత్‌రూమ్‌లు నిర్మించడం మా కోరిక మేరకే జరిగింది.
– ప్రసన్న, సెకండియర్, హన్మాజిపేట

తరలించకుండా ఉండేందుకే..



ఈ సమస్య పరిష్కరించాలంటే ఇక్కడి నుంచి మరో ప్రాంతానికి కొన్ని నెలలు తరలించేందుకు అధికారులు ప్రయత్నించారు. దీంతో విద్యార్థుల చదువులకు ఇబ్బంది ఏర్పడుతుందని దృష్టిలో పెట్టుకుని పిల్లల తల్లిదండ్రులం కొత్త బాత్‌రూమ్‌లు నిర్మించేందుకు కమిటీ ఏర్పాటు చేశాం.
– తుపాకుల దేవయ్య, విద్యార్థిని తండ్రి, మర్రిపల్లి

పిల్లలకు ఎంత చేసినా తక్కువే



మా ఊరిలో ఉన్న ఈ కస్తూర్బా పాఠశాలకు ఎంత చేసినా తక్కువే. వివిధ గ్రామాల నుంచి పిల్లలు మా దగ్గరి స్కూల్‌లో చదువుతున్నారు. వారికి ఇబ్బందులు లేకుండా చూస్తాం. సౌకర్యాలు కల్పించడంలో గ్రామ సర్పంచ్‌గా నాక్కూడ బాధ్యత ఉంది. ఇప్పటి వరకు ఈ కళాశాలకు నా వంతు సహాయం అందిస్తున్నాను.
– కట్కం మల్లేశం, సర్పంచ్, మర్రిపల్లి

విశ్వకర్మలు అన్ని రంగాల్లో రాణించాలి

- మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ
- క్యాలెండర్ ఆవిష్కరణ


క్యాలెండర్లు ఆవిష్కరిస్తున్న చైర్‌పర్సన్ కళ

సిరిసిల్లటౌన్: విశ్వకర్మలు అన్ని రంగాల్లో రాణించాలని సిరిసిల్ల మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ పేర్కొన్నారు. ఆదివారం విశ్వకర్మ కార్పెంటర్స్ వెల్ఫేర్ సొసైటీ ప్రథమ వార్షికోత్సవానికి హాజరై మాట్లాడారు. ప్రాచీనకాలం నుంచి నేటి వరకు సమాజాభివృద్ధిలో విశ్వకర్మల పాత్ర ఎనలేనిదన్నారు. విశ్వకర్మ సొసైటీ ఆధ్వర్యంలో ముద్రించిన క్యాలెండర్లను ఆవిష్కరించారు. మున్సిపల్ వైస్‌చైర్మన్ మంచె శ్రీనివాస్, అఖిల భారత విశ్వకర్మ పరిషత్ అధ్యక్షుడు శ్రీరాముల వేణుగోపాలాచారి, మండల అధ్యక్షుడు సనుగుల రవీందర్, కార్పెంటర్స్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు రేవోజు ప్రవీణ్, నాయకులు తిప్పవరం మల్లేశం, రుద్రోజు శ్రీధర్, విశ్వనాథుల రమేశ్, విశ్వనాథుల కిషన్, దుంపేట రవీందర్, కాంభోజ నాగభూషణం, చెలిమెల చారి, చెలిమల రామస్వామి, కాంభోజ బ్రహ్మచారి, కమలాకర్ తదితరులు పాల్గొన్నారు.

యాదవసంఘ భవనానికి రూ.50వేలు విరాళం



బోయినపల్లి: మండలంలోని మల్లాపూర్ అనుబంధ గ్రామం రేగుపల్లి యాదవ సంఘం భవన నిర్మాణానికి గ్రామానికి చెందిన బొల్లం బ్రదర్స్ రూ. 50 వేలు అందించారు. బొల్లం శ్రీపాల్‌రెడ్డి, బొల్లం జీవన్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

కల్తీ మద్యం విక్రయిస్తున్నారని ఆందోళన

- ఎల్లారెడ్డిపేటలో కొనుగోలుదారునిపై నిర్వాహకుల దౌర్జన్యం
- ఎక్సైజ్ అధికారులకు ఫిర్యాదు


ఆందోళన చేస్తున్న వినియోగదారులు

ఎల్లారెడ్డిపేట: మండల కేంద్రంలోని ఓ వైన్‌షాపులో కల్తీ మద్యం విక్రయిస్తున్నారని వినియోగదారులు ఆదివారం ఆందోళనకు దిగారు. కల్తీ మద్యం విక్రయాలపై ఎక్సైజ్ అధికారులకు ఆదివారం ఫిర్యాదు చేశారు. వారు తెలిపిన వివరాలు. మండల కేంద్రంలోని ఓ వైన్‌షాపులో స్థానికుడు అల్లం లక్ష్మణ్ ఓ మద్యం బాటిల్ కొనుగోలు చేశాడు. అయితే మద్యం వాసన కూడా రావడం లేదని గ్రహించి షాప్ యజమానికి నిలదీగా.. దానికి బదులు మరో బాటిల్ ఇచ్చాడు. ఆ బాటిల్‌లోని మద్యం కూడా కల్తీదని గ్రహించిన వినియోగదారుడు షాప్ ఓనర్‌ను నిలదీయగా.. వారు కొనుగోలుదారుడిపైనే దుర్భాషలాడారు. లక్ష్మణ్‌తోపాటు మరికొందరు ఎక్సైజ్ కార్యాలయానికి వెళ్లి కల్తీ మద్యం విక్రయాలపై ఫిర్యాదు చేశారు. ఈ సంఘటనపై ఎక్సైజ్ సీఐ ఎంపీఆర్ చంద్రశేఖర్‌ను వివరణ కోరగా.. తమ సిబ్బందిని వైన్‌షాప్‌కు పంపించి మద్యాన్ని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. శాంపిల్స్‌ను ల్యాబ్‌కు తరలించినట్లు చెప్పారు. కల్తీ మద్యంగా తేలితే దుకాణం నిర్వాహకులపై చర్యలు తీసుకుంటామన్నారు.

పరామర్శ



తంగళ్లపల్లి(సిరిసిల్ల): ఇల్లంతకుంట మండలం పొత్తూరుకు చెందిన రొండ్ల కరుణాకర్‌రెడ్డి నానమ్మ ఇటీవల మరణించగా వారి కుటుంబ సభ్యులను మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ ఆదివారం పరామర్శించారు.

ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోవాలి

- బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు నర్సయ్య


మాట్లాడుతున్న నాయకులు

ఎల్లారెడ్డిపేట(సిరిసిల్ల): కాంగ్రెస్ ప్రభుత్వం ఈనెల 28 నుంచి అమలుచేసే సంక్షేమ పథకాలను అందరూ సద్వినియోగం చేసుకోవాలని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దొమ్మాటి నర్సయ్య కోరారు. ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఆదివారం ఆయన మాట్లాడారు. ఎన్నికల హామీలో భాగంగా ఇచ్చిన ఆరు గ్యారంటీలను 28 నుంచి అమలు చేయనున్నట్లు తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు సౌకర్యంపై ఆటోడ్రైవర్లు ఆందోళనకు గురికావద్దని, ప్రభుత్వం ఆదుకుంటుందని తెలిపారు. సంక్షేమ పథకాల అమలులో అవకతవకలు లేకుండా గ్రామసభలు నిర్వహించి లబ్ధిదారులను ఎంపిక చేయనున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ మండలాధ్యక్షుడు సద్ది లక్ష్మారెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు ఎస్‌కే గౌస్, జిల్లా కార్యదర్శి లింగంగౌడ్, వంగ గిరిధర్‌రెడ్డి, నాయకులు బాబు, రాములు, రాజునాయక్ తదితరులు పాల్గొన్నారు.

లోవోల్టేజీ సమస్యకు చెక్

- సెస్ వైస్‌చైర్మన్ దేవరకొండ తిరుపతి


ట్రాన్స్‌ఫార్మర్‌ను ప్రారంభిస్తున్న సెస్ వైస్ చైర్మన్

కోనరావుపేట: గ్రామాల్లో లోవోల్టేజీ సమస్య పరిష్కారానికి కృషి చేస్తున్నామని సెస్ వైస్‌చైర్మన్ దేవరకొండ తిరుపతి పేర్కొన్నారు. కోనరావుపేట మండలం నాగారంలో ఏర్పాటు చేసిన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను ఆదివారం ప్రారంభించి మాట్లాడారు. లైన్ ఇన్‌స్పెక్టర్ వైకుంఠం, బొమ్మెన కిషన్‌రావు, ప్రకాశ్, రైతులు పాల్గొన్నారు.

అందుబాటులో ఉంటా..
సమస్యలు పరిష్కరిస్తా


ఆర్యవైశ్యుల ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

- ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

రుద్రంగి(వేములవాడ): నియోజకవర్గ ప్రజల ఆశీర్వాదంతో ఎమ్మెల్యేగా గెలిచానని.. అందుబాటులో ఉంటూ.. సమస్యలు పరిష్కరిస్తానని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. రుద్రంగిలో ఆదివారం నిర్వహించిన కృతజ్ఞత సభలో పాల్గొని మాట్లాడారు. వేములవాడను అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నిలుపుతానన్నారు. రుద్రంగిలోని మేజర్ గ్రామపంచాయతీలో ప్రభుత్వ ఆస్పత్రి, డిగ్రీ కళాశాల అవసరముందన్నారు.

ఆదికి అడుగడుగునా నీరాజనం

ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత తొలిసారి రుద్రంగికి రాగా.. ప్రజలు నీరాజనం పట్టారు. మంగళహారతులు, బోనాలు, బతుకమ్మలతో స్వాగతం పలికారు. గజమాలతో సత్కరించారు. రుద్రంగి సర్పంచ్ తర్రె ప్రభలత, కాంగ్రెస్ రుద్రంగి, కథలాపూర్ మండల, గ్రామాల అధ్యక్షులు, ఉపాధ్యక్షులు తూము జలపతి, కాయితి నాగరాజు, సామ మోహన్‌రెడ్డి, తర్రె మనోహర్, నాయకులు చెలుకల తిరుపతి, గడ్డం శ్రీనివాస్‌రెడ్డి, తర్రె లింగం, ఎర్రం గంగనర్సయ్య, గండి నారాయణ, ధార్న మల్లేశం, దేశవేని శ్రీనివాస్, విక్రమ్, వినోద్, రవి, పరందాము ఉన్నారు.

సమాజంలో ఆర్యవైశ్యుల పాత్ర ప్రశంసనీయం


గజమాలతో సత్కరిస్తున్న రుద్రంగి గ్రామస్తులు

వేములవాడ: సమాజంలో ఆర్యవైశ్యుల పాత్ర గొప్పదని, ఎవరికైనా ఆపదొస్తే ఆర్యవైశ్యులే అండగా నిలుస్తారంటూ ఆది శ్రీనివాస్ కొనియాడారు. స్థానిక వాసవీ ఆర్యవైశ్య కల్యాణ మండపంలో ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్నారు. ఆ సంఘం అధ్యక్షుడు బుస్స శ్రీనివాస్, తదితరులు ఉన్నారు.

కులబాంధవులకు కృతజ్ఞతలు

కులబాంధవుల సహకారం మరవలేనిదని, అందుబాటులో ఉంటానని విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. స్థానిక మున్నూరుకాపు సంఘం ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొని కృతజ్ఞతలు తెలిపారు. రానున్న రోజుల్లో ప్రభుత్వ సహకారంతో సంఘం అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. మున్నూరుకాపు సంఘం నాయకులు పాల్గొన్నారు.

జ్యోతి స్వరూపనే శరణమయ్యప్ప



ముస్తాబాద్: మండలంలోని ఆవునూరులో అయ్యప్పస్వామి పడిపూజ మహోత్సవం ఆదివారం కన్నుల పండువగా నిర్వహించారు. జ్యోతి స్వరూపుడు.. పంచగిరూషుడికి ప్రత్యేకంగా అభిషేకం చేశారు. రాజుగురుస్వామి ఆధ్వర్యంలో జరిగిన పడిపూజ మహోత్సవాన్ని గ్రామ పెద్దలు జరిపించారు. ప్రత్యేక పూజలు, భజనలతో స్వామియే శరణమయ్యప్ప అంటూ భక్తులు పరవశించిపోయారు. స్వామి ఆభరణాల వేడుకలను అంగరంగవైభవంగా చేశారు. ఎంపీపీ శరత్‌రావు, జెడ్పీటీసీ నర్సయ్య, ఏఎంసీ చైర్మన్ అక్కరాజు శ్రీనివాస్, సర్పంచ్ కల్యాణి, ఎంపీటీసీ లలిత, గురుస్వాములు నాగరాజు, వెంకన్న, జితేందర్‌రావు, వేముల రవీందర్‌గౌడ్, మహేశ్, బద్దెపూరి శ్రీను, నక్కదాసరి రవి, వేణు, శ్రీనివాస్‌గౌడ్, వేణు, భాను, సతీశ్‌చందర్, క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

ప్రేమించిన యువకుడితోనే పెళ్లి చేయండి

- పురుగుల మందు డబ్బాతో యువతి ఆందోళన


కౌన్సిలింగ్ ఇస్తున్న సఖీ సెంటర్ సిబ్బంది

ముస్తాబాద్: ప్రేమిస్తున్నానని.. పెళ్లి చేసుకుంటానని.. నమ్మించి మోసం చేసిన యువకుడిపై చర్యలు తీసుకుని న్యాయం చేయాలని ఓ యువతి పురుగుల మందు డబ్బాతో రెండో రోజు ఆదివారం ఆందోళన చేపట్టింది. బాధిత యువతి కథనం మేరకు.. ముస్తాబాద్‌కు చెందిన దినేశ్ ప్రేమిస్తున్నానని, పెండ్లి చేసుకుంటానని నమ్మించాడని పేర్కొంది. తనకు ఇదివరకే వివాహమైందని, తన భర్తతో విడాకులు సైతం సదరు యువకుడే ఇప్పించాడని తెలిపింది. ఏడు నెలలుగా ముస్తాబాద్‌లోని ఓ అద్దె ఇంట్లో కాపురం పెట్టాడని తెలిపింది. పెండ్లి చేసుకోవాలని ఒత్తిడి తేవడంతో ముఖం చాటేశాడని ఆవేదన వ్యక్తం చేసింది. సదరు యువకుడితోనే వివాహం జరిపించాలని వేడుకుంది. ఈ విషయం తెలుసుకున్న పోలీసులు, సేవాలాల్‌తండా గ్రామ పెద్దలు, సఖీ కేంద్రం ఇన్‌చార్జి సరిత ముస్తాబాద్‌కు చేరుకున్నారు. ఆందోళన చేస్తున్న యువతితో మాట్లాడారు. సిరిసిల్ల సఖీ కేంద్రానికి తీసుకెళ్తామని ఇన్‌చార్జి సరిత పేర్కొన్నారు. సదరు యువతికి కౌన్సెలింగ్ నిర్వహిస్తామని తెలిపారు.


రుద్రవరంలో 2010-11వ బ్యాచ్ పదోతరగతి విద్యార్థులు


గూడెంలో 2004-05 పదోతరగతి బ్యాచ్ విద్యార్థులు

అ'పూర్వ' సమ్మేళనం

వేములవాడఅర్బన్/ ముస్తాబాద్/ కోనరావు పేట: వేములవాడ మండలం రుద్రవరంలోని ఉన్నత పాఠశాలలో 2010-2011 పదోతరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించుకున్నారు. నాంపల్లిలోని శ్రీలక్ష్మీనరసింహస్వామి గార్డెన్‌లో సమావేశమయ్యారు. 12 ఏళ్ల తర్వాత ఒకే వేదికపై కలవడంతో వారు చిన్ననాటి చదువుకున్న జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. కోనరావుపేట మండలం నిమ్మపల్లిలో 2010-11 పదో తరగతి బ్యాచ్ విద్యార్థులు పన్నెండేళ్ల తర్వాత కలుసుకున్నారు. ముస్తాబాద్ మండలంలోని గూడెం జిల్లా పరిషత్ స్కూల్ పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఆదివారం జరిగింది. గూడెం పాఠశాలలో 2004-05 ఎస్సెస్సీ బ్యాచ్‌కు చెందిన విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించుకున్నారు. ఉపాధ్యాయులు వెంకటాచారి, రవి, శ్రీనివాస్, వెంకటేశ్, అనంతాచారిలను సన్మానించారు. ఉన్నత చదువుల కోసం విడిపోయిన వారంతా జీవితంలో స్థిరపడ్డ తర్వాత కలుసుకున్నారు. చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. ప్రసాద్, శ్రీకాంత్, నరేశ్, కైలాశ్, మల్లేశ్, రమేశ్, నవీన్, రాజు, తిరుపతి, సుమలత, సంగీత, మల్లిశ్వరి, జుబేదా, అనిత, వనిత, రూప అరుణ, లావణ్య, రజిత, జయరాం, రాజ్‌కుమార్, సదానందం, గణేశ్, తిరుమల, లత, మారుతి, వంశీ, నవీన్‌బాబు, భాస్కర్, కిషన్ పాల్గొన్నారు.


నిమ్మపల్లిలో 2010-11వ బ్యాచ్ పదోతరగతి విద్యార్థులు